విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 12 మార్చి 2025 8 పేజీలు

మే 15 నుంచి ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు

- మూడు రోజుల పాట తిరుపతిలో సభలు నిర్వహణ
- సభలు విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్ పిలుపు

- వార్త మెయిన్‌లో

బీజేపీ @ బ్లాక్ మెయిల్ నెం.1

- భారత్ ఆత్మగౌరవాన్ని తాకట్టుపెడతారా
- యూరప్ దేశాలు తిరగబడి మూకుమ్మడిగా అమెరికాకు ఆంక్షలు విధించాయి
- భారత్ తలొగ్గి ఆంక్షలు పెట్టలేకపోవడం శోచనీయం
- ప్రజలపై మరింత భారాన్ని పెంచే ప్రయత్నమే
- ఆదానీకి మేలు చేసే పనిలో కేంద్రం ముందుచూపు

భారత్ ఆత్మగౌరవాన్ని కేంద్ర ప్రభుత్వం అమెరికాకు తాకట్టుపెట్టే చర్యలు చేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మండిపడ్డారు. మంగళవారం తిరుపతిలోని గంధమనేని శివయ్య భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అమెరికా ప్రెసిడెంట్ అయ్యాక వారి దేశంలోని ఏర్పడ్డ లోటు బడ్జెట్లో పూడ్చుకోవడానికి, అప్పుల నుంచి బయటపడేందుకు ప్రపంచ వ్యాప్తంగా షరతులు, ఆంక్షలు విధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అమెరికాపై 29 ట్రిలియన్ డాలర్ల అప్పు ఉందన్నారు. వాటి నుంచి బయటపడేందుకు ట్రంప్ అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

- వార్త మెయిన్ పేజీలో

సమ్మర్ క్యాంపులు నిర్వహించాలి

- 5వ తరగతి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యం పెంపునకు కృషిచేయండి : కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులలో అభ్యసన సామర్థ్యం పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నుండి సమగ్ర శిక్ష ఏపిసి వెంకట రమణతో కలసి 5వ తరగతి విద్యార్థులలో మాతృభాష అయిన తెలుగు, గణితం, తదితర పాఠ్యాంశాలలో అభ్యసన సామర్థ్యాల పెంపు పై ఎంఈఓ లు, హెచ్‌ఎం లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 5వ తరగతి నుండి 6వ తరగతికి వెళ్ళే విద్యార్థులకు తెలుగు, గణితం, ఇంగ్లీషు, తదితర పాఠ్యాంశాలలో కనీస జ్ఞానం పొందేలా హెచ్‌ఎం లు, టీచర్లు కృషి చేయాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పై తల్లిదండ్రులతో

2

గరిమెళ్ళకు ఘన వీడ్కోలు

- ప్రభుత్వ లాంఛనాలతో అంతిమయాత్ర
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకుడు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ స్వగృహం చేరుకొని వారి పార్థివ దేహానికి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఘనంగా వీడ్కోలు పలికి, నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకుడు బాలకృష్ణ ప్రసాద్ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరపాలని

2

సాంకేతిక యుగంలో
సమానత్వపు అడుగులు

- మహిళా దినోత్సవ సందర్భంగా వారం రోజులు కార్యక్రమముల నిర్వహణ ముగింపు సభ

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ విమెన్ స్టడీస్ విభాగము ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముగింపు వేడుకలను ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ విసి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ స్త్రీల కూ రాజకీయ ప్రాతినిధ్యం పెరిగినప్పుడే సమానత్వం పునాదిగా కలిగిన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ నూ ఉపయోగించి సోషల్ మీడియాలో మహిళల పట్ల అభ్యంతరకర పోస్టు వ్యాప్తి

2లో

గరిమెళ్ళకు ఘన వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి) ఆదేశించారని తెలిపారు. గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ తిరుమల దేవస్థానం లోనే కాకుండా యావత్ భారతదేశానికి ఆయన అందించినటువంటి విశేష సేవ స్ఫూర్తిదాయకం అని అన్నారు. అన్నమయ్య సంకీర్తనకు స్వర కల్పన చేసిన గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ మరణం తీరని లోటు అని తెలిపారు. అన్నమయ్య కీర్తనలు ప్రజలందరికీ కూడా అందుబాటు లోకి తీసుకురావడానికి ఆయన చేసినటువంటి కృషి మన దేశానికి ఎంతో గర్వకారణం అని తెలిపారు. తదనుగుణంగానే మంగళవారం గరిమెళ్ళ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరుపుకోవడం జరిగిందని, అందులో భాగంగా అంత్యక్రియలో పాల్పంచుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, చీఫ్ పిఆర్ఓ డా.రవి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీ రామ్ రఘునాథ్, అన్నమాచార్య ప్రాజెక్టు సిబ్బంది కళాకారులు, ఆస్థాన గాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమానత్వపు అడుగులు

(మొదటి పేజీ తరువాయి) నిరోధానికి కఠినమైన చర్యలు చేశారని గుర్తు చేస్తూ, సాంకేతికత తో సమానత్వం సాధించేందుకు కృషిచేయాలన్నారు. విమెన్స్ విభాగ అధిపతి, కార్యక్రమ నిర్వాహకురాలు ఆచార్య డి సాయి సుజాత మాట్లాడుతూ గత వారం రోజులుగా చిత్ర లేఖనం, వక్తృత్వ పోటీలు, ఎగ్జిబిషన్, లింగ సమానత్వం, హింసలపై అవగాహనా కార్యక్ర మాలు నిర్వహణ చేశామన్నారు. కార్యక్రమం లో భాగం గా పరిశోధక సంచిక, అవగాహన కరపత్రాల ఆవిష్కరణ, వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమము లో మహిళా డీఎస్పీ శ్రీలత, విపి ఆచార్య భాస్కర్ రెడ్డి, డా.రమణ, డా.రాజేశ్వరి, డా. శ్రీలత కిషోర్, డా. జగదీశ్వరి, డా. సునీత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపులు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి) ఉపాధ్యాయులు తరచూ చర్చించాలన్నారు. రానున్న 40 రోజుల వ్యవధిలో విద్యలో వెనుకబడిన విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.విద్యలో వెనుకబడిన 5వ తరగతి విద్యార్థుల జాబితాను మండలాల వారీగా తయారు చేసి ఎంఈఓ లకు పంపడం జరుగుతుందని,సమగ్ర శిక్ష అధికారులు ఎంఈఓ లు సమగ్ర ప్రణాళికలు రూపొందించి ముందు కెళ్లాలన్నా రు.పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి మెరుగైన విద్యను అందించడం ఒక భాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రాథమిక విద్య సమయంలో విద్యార్థులకు చదవడం, రాయడం, గణితంలో కనీస జ్ఞానం లేకపోతే భవిష్యత్తు లో చాలా సమస్యలను ఎదుర్కొంటారన్నారు. సమ్మర్ క్యాంప్ లు నిర్వహించాలన్నారు.

స్మశాన వాటికలను పరిశుభ్రంగా ఉంచండి

– కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర – తిరుపతి : నగరంలోని స్మశాన వాటికలను పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ 33 వార్డు లోని హరిశ్చంద్ర స్మశాన వాటిక, దొబిఘాట్, సుందరయ్య నగర్, స్కావెంజర్స్ కాలని తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, అధికారులతో కలసి కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. శ్మశానం చుట్టూ పక్కల ప్రాంతాల్లో చెత్త చెదారం ఉండడం పట్ల కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. స్మశానంలో నెలకొని ఉన్న సమస్యలను ప్రజలు కమిషనర్ దృష్టి తెచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మశాన వాటికలను, దొబిఘాట్ ను శుభ్రంగా ఉంచాలని అన్నారు. స్మశాన వాటికలో కర్మక్రియలకు వచ్చే వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సుందరయ్య నగర్, రైల్వే కాలని, స్కావెంజర్స్ కాలనిలో ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక సదుపాయాలు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మురుగునీటి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈ.ఈ. రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు. రమణ, రాజు, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి మూర్తి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి అన్నారు.

పి-4 సర్వేపై గ్రామ వార్డు సభలు

విస్తృతంగా అవగాహన – పిజిఆర్ఎస్ అర్జీలకు గడువులోగా పరిష్కారం

– జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) పై జిల్లా రెవెన్యు అధికారి నరసింహులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. ఎండార్స్మెంట్లను జాగ్రత్తగా అప్లోడ్ చేయాలని తెలిపారు. సరైన పరిష్కారం చూపగలిగితే రీ ఓపెన్ కేసుల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. పదే పదే రీ ఓపెన్ అవుతున్నా కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టలని, అర్జీలు బియాండ్ ఎస్ఎల్ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసుకోవాలని, పిజిఆర్ఎస్ పై నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సున్నా పేదరికం లక్ష్యంగా పి4 సర్వేలో భాగంగా ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్ లు పి4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ , పార్ట్నర్షిప్) పాలసీకి వెనుకబడిన గ్రామాలలో సర్వే ప్రక్రియ పై గ్రామ సభలు, వార్డు సభలను నిర్వహించి వారికీ పి4 పై అవగాహన కల్పించాల్సిందిగా మండల అధికారులను, మున్సిపాల్ అధికారులను ఆదేశించారు. పల్లె పండుగ కార్యక్రమములో భాగంగా సిసి రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనిలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో సింగల్ యూస్ ప్లాస్టిక్ ను శనివారం లోపల పూర్తిగా నిలిపివేయాలని ఎవరు వినియోగించరాదని సంబందిత అధికారులను ఆదేశించారు. జిల్లా నందు ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే, వర్క్ ఫ్రామ్ హోమ్ సర్వే ను 15వ తేదీ లోపల పూర్తి చేయాలని జిల్లా పరిశ్రమల అధికారులు, మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు అందరూ కలసి నిర్లక్ష్యం వహించకుండా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ సుశీలా దేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోస్మాండ్, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్, డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ బీసీ సెల్ అధ్యక్షులుగా చెంచు మోహన్ యాదవ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సిఫార్సుల మేరకు చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ బీసీ సెల్ అధ్యక్షులుగా చెంచు మోహన్ యాదవ్ నియమితులయ్యారు.వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గ అనుబంధాల విభాగాల అధ్యక్షులను నియమించిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా చెంచు మోహన్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులుగా నియమించిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి,తుడ మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ సీపీకి తిరిగి పూర్వవైభవం తీసుకురావడానికి కార్యకర్తలతో కలిసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

తెప్పపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి విహారం

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల్లో మూడో రోజైన మంగళవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు తెప్పపై విహరించారు.ముందుగా సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారి ఉత్సవమూర్తుల ఊరేగింపు మొదలైంది. ఆలయ నాలుగు మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దకు చేరుకుంది. స్వామి, అమ్మవార్లు మూడుసార్లు విహరిస్తూ భక్తులకు దర్శనమి చ్చారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, టీటీడీ బోర్డు సభ్యుల పనబాక లక్ష్మి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రూ 2,200 కోట్లు దాటిన టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ విరాళాలు

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్: అన్నప్రసాద విరాళాలపై టీటీడీ అధికారులు కీలక ప్రకటన చేశారు ఇప్పటివరకు అన్నప్రసాద ట్రస్టుకు 9.70 లక్షల భక్తులు విరాళాలు ఇచ్చినట్లు పేర్కొంది టీటీడీ పాలకమండలి శ్రీవారి అన్నప్రసాదాల కోసం ప్రపంచవ్యాప్తంగా భక్తులు అందజేసిన విరాళాల మొత్తం 2,200 కోట్ల రూపాయలకు చేరుకున్నట్లు వివరించింది అన్న ప్రసాదం ట్రస్ట్ కు విరాళాలను ఇవ్వడాన్ని టీటీడీ సులబంతరం చేసిన విషయం తెలిసిందే వీటికోసం ప్రత్యేకంగా కియోస్కలను అందుబాటులోకి తీసుకొచ్చింది తిరుమల మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం తిరుపతి శ్రీ గోవిందరాజు స్వామి ఆలయం కడప వంటి ఇవి అందుబాటులో ఉంటున్నాయి ఇవి ఏర్పాటైన తర్వాత విరాళాల సంఖ్య భారీగా పెరిగినట్టు అయింది విరాళాలను ఇవ్వడానికి వివిధ బ్యాంకులు ఈ కియోస్క లను టీటీడీకి విరాళాలను అందజేశారు ఈ మిషన్ల ద్వారా భక్తులు ఎస్వి అన్న ప్రసాదం ట్రస్ట్ కు సులభంత్రంగా విరాళం అందించవచ్చు ఒక రూపాయి నుండి 99.999 రూపాయల వరకు మనకు తోచిన మొత్తాన్ని కియోస్క మిషన్ లోనే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి యూపీఐ ద్వారా విరాళం అందించవచ్చు టీటీడీని పూర్తిగా డిజిటలేషన్ చేయడంలో భాగంగా ఈ మిషన్ను అందుబాటులోకి తీసుకొచ్చింది టీటీడీ భవిష్యత్తులో మరిన్ని కియో స్క మిషన్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటుంది అలాగే తిరుమల శ్రీవారి దర్శనార్థం దేశ విదేశాల నుండి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు రుచిగా శుచిగా ఒకరోజు అన్న ప్రసాదాలను అందించేందుకు టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టు ఒకరోజు విరాళా పథకం కొనసాగుతుంది ఒకరోజు పూర్తిగా అన్న ప్రసాద వితరణకు 44 లక్షల రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది ఇందులో ఉదయం అల్పాహారం కోసం 10 లక్షలు రూపాయలు మధ్యాహ్నం భోజనం కోసం 17 లక్షల రూపాయలు రాత్రి భోజనం కోసం 17 లక్షల రూపాయలు ఖర్చవుతాయని టీటీడీ వివరించింది ఈ మొత్తాన్ని చెల్లించిన దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు విరాళం అందించే దాత పేరును వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు.

భక్తి భావం... సేవలు అద్భుతం

– శ్రీ శివశక్తి సేవా చారిటబుల్ ట్రస్టు సేవలు విస్తృతం

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : భక్తిభావం నిండిన పంతులు.. నిత్యం దైవ పూజా కార్యక్రమాలు.. మనసంతా ఆ భగవంతుని ఆరాధన.. ఈ పరిస్థితుల్లో భక్తుల సేవలో తరించాలనే ఆలోచన సేవా ట్రస్టు ఏర్పాటుకు దారితీసింది. ఇదే శ్రీ శివశక్తి సేవా చారిటబుల్ ట్రస్ట్ .ఈ ట్రస్టు సేవలు పదేళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతూ అందరి మన్ననలు అభినందనలు అందుకుంటున్నాయి. ఈ ట్రస్టుకు చెందిన సభ్యులు నీలకంత గురుకుల్, వారి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ఈ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకెళుతున్నారు. ప్రతియేటా ముక్క ంటి బ్రహ్మోత్సవాలు శ్రీకాళహస్తీశ్వరుని కైలాసగిరి ప్రదక్షిణకు వేలాదిగా తరలివచ్చే భక్తజనులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒక్కో ఏడాది ఒక్కో విధంగా సేవలు అందిస్తున్నారు. ఓ సారి మజ్జిగ పంపిణీ చేస్తే మరో సారి బెల్లం పానకం.. ఇంకో సారి ఆహారం ఇలా ట్రస్టు సేవలను భక్తి భావంతో నిర్వహిస్తున్నారు. అంతేకాదు పండుగలు, పౌర్ణ మి, అమావాస్య వంటి రోజుల్లోనూ వీరి సేవా కార్యక్రమాలుకొన సాగుతున్నాయి. నిత్యం దైవ పూజలు, ఆరాధనలు, భక్తులకు అన్న ప్రసాదాలు, తిరక లేని రోజు వారి జీవితంలో కూడా అలుపె రగని విధంగా భక్తి భావంతో శ్రీ శివశక్తి సేవా చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు అద్భుతమని పలువురు కొనియాడు తున్నారు. ఇలా భక్తుల సేవే ప్రజాసేవే పరమాత్ముని సేవగా పలు సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. తమ సేవల ద్వారా పలువురి నుంచి అభినందనలు అందుకుంటున్నారు. నిరంతరాయంగా కొనసాగుతున్న ట్రస్టు సేవా కార్యక్రమాల్లో భాగ్యస్వాములు కావాలనుకునే దాతలు విరివిగా విరాళాలు అందించవచ్చునని తెలిపారు. విరాళాలు అందించే దాతలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదయ పన్ను శాఖ నిబంధనల ప్రకారం 80జీ కింద పన్ను రాయితీ అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

పాలిటెక్నిక్, ఏపిఆర్‌జేసి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర – తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 2025-2026 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు, 10వ తరగతి మార్చ్ 2025 పరీక్షలకు హాజరవుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు అని,రాష్ట్ర స్థాయిలో 25 ఏప్రిల్ 2025 న ప్రవేశ పరీక్ష నిర్వాహించబడునని,దరఖాస్తు లు సమర్పించుటకు 31/03/2025 చివరి తేదీ అని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ఎ ఎన్.విశ్వనాథ్ రెడ్డి తెలియ చేశారు. 2025-2026 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 30న జరుగుతుందని విశ్వం పోటి పరీక్షల సమాచార కేంద్రం అధినేత డాక్టర్ ఎన్ . విశ్వ నాథ్ రెడ్డి పేర్కొన్నారు.పదో తరగతి ఉత్తీర్ణత అయినా, ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 8688888802/03, 9399976999 నెంబరులకు సంప్రదించ వచ్చునని తెలిపారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు 32,957 మంది హాజరు

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : జిల్లాలో నేడు జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయని, మంగళవారం జరిగిన పరీక్షలకు తిరుపతి జిల్లా వ్యాప్తంగా 32,957 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐఓ జీ.వి.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 86 జనరల్, 15 ఒకేషనల్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫిజిక్స్ పేపర్ -1, ఎకనామిక్స్ పేపర్ -1, ఒకేషనల్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు జనరల్ 32,541 మంది, ఒకేషనల్లో 1,357 మంది మొత్తం 33,898 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 846 , ఒకేషనల్లో 95 మంది మొత్తం 941 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామని ఆర్ఐఓ ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర–తొట్టంబేడు: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావు హెచ్చరిం చారు. తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పరిధిలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో రెవిన్యూ ఇన్స్ పెక్టరు నాగరాజు ఆధ్వర్యంలో మంగళ వారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు మధుసూ దనరావు మాట్లాడుతూ... చిట్టత్తూరు రెవిన్యూ పరిధిలో సుమారు 1,500 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఇది చాలా విలువైనది కావడంతో కొందరు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తు న్నారని మధుసూదనరావు చెప్పారు. ప్రభుత్వ భూమిలో కొందరు అనుమతి లేకుండానే నిర్మాణాలు చేశారన్నారు. ఇలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఆక్రమణలపై ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరి స్తోందన్నారు. ప్రభుత్వ భూమి అక్ర మించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించమని తహసీల్దారు మధుసూ దనరావు హెచ్చరించారు. ప్రజలు ఇది గమనించి సహకరించాలని ఆయన కోరారు.

గూడూరు పరిశుభ్రతకు సహకరించండి

– గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర –గూడూరు : పట్టణ ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బంది కి అందించాలని మున్సిపాలిటీకి చెల్లించవలసిన ఇంటి పన్నులు కులాయి ,ఖాళీ స్థలముల పన్నులను సకాలంలో చెల్లించి గూడూరు పట్టణాభివృద్ధికి సహక ంచాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు గూడూరు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వ ర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుర పాలక కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజలందరూ సహకరించాలని తడి చెత్త పొడి చెత్త ప్రమాదకర చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బంది వచ్చినపుడు ఇవ్వా లని దీనివల్ల జబ్బులు రాకుండా ఉంటాయని తెలిపారు పర్యావ రణానికి ప్రమాదకర స్థాయిలో ప్లాస్టిక్ వాడకం ఉందని వ్యాపార స్తులకు ఈ నెల 15వ తేదీ వరకు సమయం ఇచ్చామని ఆ తరువాత ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు పురపాలక సంఘం అందిస్తున్న మౌలిక వసతు లకు ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లిస్తే సిబ్బందికి జీతాలు ఇవ్వడం జరుగుతుందని పన్నులు చెల్లించని వారి నివాసాలను జప్తు చేయడం జరుగుతుందని వెల్లడించారు .

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ విజయవంతం

విశాలాంధ్ర – పుత్తూరు : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పుత్తూరు పట్టణం నందు స్వామి వివేకానంద స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పరీక్షలు నిర్వహించారు ప్రశ్నపత్రాలను స్వామి వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ సదాశివ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ సంఘం పోరాటాలు కాకుండా విద్యార్థుల యొక్క ప్రతిమను తీయడంలోనూ విద్యా ర్థులకు ప్రోత్సహించడంలోనూ ముందుంటుందన్నారు. టెన్త్ క్లాస్ పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్పులతో నిజం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ సదాశివయ్య పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఛలో విజయవాడ

విశాలాంధ్ర – వెంకటగిరి: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమం జయప్రదంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జా మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మిక సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం దృష్టి పెట్టాలని అదేవిధంగా ఇంజనీరింగ్ విభాగముల పని చేస్తున్న కార్మికులకి వారాంతపు సెలవులు పండగ సెలవులు ఇవ్వాలని వేతన పెంపు విషయంపై సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మున్సిపల్ కార్మికులు అన్ని విభాగాల వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పర్మినెంట్ పరిస్థితి కార్మికులకు పెండింగ్లో ఉన్న ,ఏరన్ లీవ్స్ వెంటనే మంజూరు చేయాలని శానిటేషన్ డ్రైవర్ల ను ,డ్రైవర్లుగా గుర్తించాలని ఈ కార్యక్రమంలో విజయవాడ ,ధర్నా చౌక్ సెంటర్లో వారు మాట్లాడారు. కార్మిక సమస్యలు ప్రభుత్వం వారు పరిష్క రించే దిశగా ముందుకు సాగాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కార్మికులు వెంకటగిరి నుండి .కందప్ప .నరేష్. శ్రీను. సుబ్రహ్మణ్యం. సింగల్ రాయుడు ..మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో టీ కేఫ్ దగ్ధం

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోనీ బనిగిసాహేబ్ పేట ప్రాంతంలో ఏర్పాటై ఉన్న ఫ్రెండ్స్ కేఫ్ లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఇన్చార్జి గూడూరు అగ్నిమాపక అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ గూడూరు పట్టణంలోని బానిగి సాహెబ్ ప్రాం తంలో ఉన్న ఎస్.కె.రిజ్వాన్ కి చెందిన ఫ్రెండ్స్ కేఫ్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో కేఫ్ దగ్ధమైందన్నారు. 2 లక్షల మేరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహా యంతో మంటలను అదుపు చేశారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తామన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

విశాలాంధ్ర–తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చిట్టత్తూరు అరుంధతివాడ వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు వారు మంగళ వారం తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావుకు వినతిపత్రం సమర్పిం చారు. చిట్టత్తూరు గ్రామ అరుంధతి వాడ వద్ద సర్వే నెంబరు: 152-23 లో 0.04 సెంట్లు ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఇది గ్రామకంఠం అని... ఇందులో అంగన్వాడీ కేంద్రం నిర్మించాలని నిర్ణయించారన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు కూడా స్పందనలో గతంలో ఫిర్యాదు చేశామన్నారు. దీంతో రెవిన్యూ సిబ్బంది అక్కడకు వచ్చి హద్దులు కూడా ఏర్పాటు చేశారన్నారు. అయితే ప్రస్తుతం ఈ భూమిని కొందరు ఆక్రమించు కోవాలని ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. అధికారులు స్పందించి ఈ ప్రభుత్వ స్థలం కాపాడాలని స్థానికులు కోరారు.

గ్రామీణ రోడ్లు బాగు చేయండి: సిపిఐ

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామీణ రోడ్లు బాగు చేయాలంటూ సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య నాయకత్వంలో పది గ్రామాల ప్రజలు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కత్తి ధర్మయ్య మాట్లాడుతూ పది గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకల కొనసాగిస్తున్న మయూర షుగర్ ఫ్యాక్టరీ మీదగా జంబు గోళం రోడ్డు గుంతల మయమై ప్రజలకి ఇబ్బంది కలిగించే విధంగా ఉన్న గ్రామీణ రోడ్లు ప్రభుత్వం బాగు చేయాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వంలో సుగుపల్లి రోడ్డుకి సుమారు 75 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినప్పటికీ, పనులు చేపట్టే కాంట్రాక్టర్ లేకపోవడంతో ఈ గ్రామీణ రోడ్డు ధ్వంసమైంది, నిండు గర్భవతులను అర్ధరాత్రి వేళ ఆసుపత్రికి తీసుకువెళ్లాలంటే దేవుడు కనపడుతున్నాడు. ఎవరికైనా పాము కాటుకు గురైన వారు ఆసుపత్రికి తీసుకు వెళ్లాలంటే అక్కడికక్కడే ప్రాణాలు హరించిపోయే విధంగా రోడ్లు దుస్థితి ఉందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం స్పందించి ప్రజాప్రయోజనాలు దావతుపడే విధంగా రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, గుర్రమ్మ, శేషాద్రి, లక్ష్మి, కిష్టమ్మ, సుబ్రహ్మణ్యం, కృష్ణమూర్తి, కృష్ణ, సుధాకర్, మల్లి, ప్రజలు పాల్గొన్నారు .

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర – పాకాల : పాకాల మండలంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను మంగళవారం సి.ఐ సుదర్శన్ ప్రసాద్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని , పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేసినట్లు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని వంద మీటర్ల లోపు ఇతరులు ఎవరూ ఉండరాదని పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్ హెచ్చరించారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చాంద్ భాష , సిబ్బంది సరస్వతి రమాదేవి,సునీత తదితరులుపాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - దొరవారిసత్రం: మండలంలోని ఏకోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'పోషణ బీ పడాయి బీ'లో భాగంగా మంగళ వారం అంగనవాడీ టీచర్స్‌లకు ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు, గర్భిణీలకు అందించే పోషకహరంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈవో కిష్టయ్య సూచించారు. అనంతరం అంగనవాడీ టీచర్స్ పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హేమలత, అంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పోషక విలువలపై అవగాహన

విశాలాంధ్ర - గూడూరు: గర్భిణీలకు, బాలింతలకు పోషక విలువలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగ న్వాడీ సిబ్బందిపై ఉందని సీడీపీవో షేక్ మెహబూబి సూచించారు. పట్టణంలోని గిరి జన గురుకుల పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భి పడాయి భి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ సిబ్బ ంది బాలింతలు, గర్భిణీలకు అవగాహన పెంపొం దించడంతో పాటు వారి తల్లిదం డ్రులకు కూడా పోషక విలువలపై అవగా హన కల్పించాలని సీడీపీవో సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ కాంచన, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, జ్యోతి, అంగన్వాడీ సూపర్‌వైజర్లు స్వరూప రాణి, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక డంప్ సీజ్

విశాలాంధ్ర - సత్యవేడు: మండలంలోని అల్లప్పగుంట గ్రామానికి సరిహద్దులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక కుప్పలను స్థానిక పోలీసులు సీజ్ చేశారు. అక్రమ ఇసుక డంపింగ్ ఉన్నట్టు సమాచారం అందడంతో మంగళవారం స్థానిక సీఐ మురళి, ఎస్ఐ రామస్వామి ఆధ్వర్యంలోనే పోలీసు బృందం అల్లప్పకుంట గ్రామానికి సరిహద్దుకు చేరుకున్నారు. ఇక్కడ హెచ్డిఎఫ్సి కాలనీ సమీపంలో మూడో కంటికి తెలియకుండా దాచి ఉంచిన ఇసుక కుప్పలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మురళి మాట్లాడుతూ దాదాపు 15యూనిట్లు ఇసుకను డంపింగ్ చేసినట్టు పేర్కొన్నారు. కొందరు ఇక్కడే ఇసుకను నిల్వ ఉంచుకొని రాత్రి వేళలో అక్రమంగా తరలిస్తున్నట్టు సమాచారం అందుతున్నట్టు చెప్పారు. ఇందులో బాగానే ఇక్కడ నిల్వ ఉంచిన ఇసుకను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎవరైనా సరే ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటుందన్నారు. స్వాధీనం చేసుకున్న ఇసుక కుప్పలను పంచనామా పూర్తి అయిన తర్వాత నాగలాపురం రెవిన్యూ అధికారులకు అప్పగించారు. ఈ దాడుల్లో పోలీసులు ఈశ్వర్‌రెడ్డి,చెల్లయ్య తదితరులు ఉన్నారు.

విచ్చలవిడిగా వృక్షాల నరికివేత

ప్రేక్షక పాత్రలో అధికారులు

విశాలాంధ్ర - సత్యవేడు: సత్యవేడులో గంగ కాలవకు ఇరువైపుల ఏపుగా పెరిగిన చెట్లను కొందరు కలప దొంగలు విచ్చలవిడిగా నరికి అక్రమంగా తరలిస్తున్నారు. గంగకాలం వెంబడి చెట్లను నరికి వేస్తూ తరలించకపోతున్న సంబంధిత గంగ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు హయాంలో తమిళనాడుకు తాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో కొన్ని కోట్ల రూపాయల ఖర్చుతో సాయిగంగ కాలువను తవ్వారు. దాదాపు రెండు దశాబ్దాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో గంగా కాల్వకు ఇరువైపులా, గట్లపై విస్తారంగా చెట్లు పెరిగిపోయింది. అయితే వీటిని తొలగించాలంటే బహిరంగ వేలం ద్వారా నిబం ధనలను అనుసరిం చాల్సి ఉంది. అయితే ఇవేవీ లేకుండా కొందరు కలప దొంగలతో గంగా అధికారులు కుమ్మకు కావడంతో అక్రమ చెట్లు నరికివేత కొనసాగు తోంది. ఇందు లో భాగంగానే మంగళవారం సత్య వేడు పట్టణం చదవాలమ్మ గుడికి సమీపంలోనే గంగ కాలవ చెట్లు నరికి వేసే ప్ర క్రియ ప్రారంభమ య్యాయి. సాక్షాత్తు గంగ అటెం డర్గా పనిచేస్తున్న మహి ళా కనుసనల్లో కలప వ్యాపారులు చెట్లు నరుకుతు న్నారు. కాలవకు ఇరువైపు లా ఉన్న పెద్ద చెట్ల కొమ్మలను మిషన్ రంపం ద్వారా కూలీలు నరికి వేస్తూ తరలిం చకపోతున్నారు. ఇప్పటికే కొత్త మారి కుప్పం ప్రాంతంలో గంగ కాలవకు ఇరువైపుల చెట్లని మటుమాయమ య్యాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి నిబంధన మేరకు చెట్లు నరికివేతను చేపట్టి తద్వారా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేల చూడాలని స్థానికులు కోరుతున్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం గ్రామ దేవత అయిన శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. కొందరు భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - పాకాల: పాకాల మండలంలో రబీ పంట సాగు చేసిన రైతులందరూ తమ పంటలను ఈ క్రాప్ బుకింగ్ ద్వారా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని పుష్పావతి పేర్కొన్నారు. ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంటల బీమా, వడ్డీ లేని పంట రుణాలు, పంట నష్టపరిహారం, మద్దతు ధరకు పంట కొనుగోలు వడ్డీ సౌకర్యాలు కలుగుతాయన్నారు. పంట నమోదు కార్యక్రమం ఈనెల 18వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఇప్పట వరకు 651 మంది రైతులు తమ పంట నమోదు చేయించుకున్నారన్నారు. మిగిలిన రైతులందరూ రైతు సేవాకేంద్రంలో కానీ మండల వ్యవసాయ కార్యాలయం ద్వారా గాని తప్పనిసరిగా తమ పంటను నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.

అగ్ని ప్రమాదంలో కారు దగ్ధం

సకాలంలో స్పందించి మంటలు అదుపుచేసిన పాకాల అగ్నిమాపక శాఖ సిబ్బంది

విశాలాంధ్ర - పాకాల: పాకాల మండలంలో మంగళవారం వేకువ జామున చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో కారు దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడంతో కారులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా ప్రాణాలతో బయట పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పాకాల అగ్నిమాపకశాఖ అధికారి గుణశేఖర్‌రెడ్డి తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి మంగళవారం ఉదయం మూడు గంటల ప్రాంతంలో తిరుపతి నుండి కొమ్మి రెడ్డి గారి పల్లి మీదుగా మదనపల్లికి వెళుతున్న కారు పది పట్ల బైలు సమీపప్రాంతంలోకి రాగా ఉన్నట్లుండి కారు లో మంటలు చెలరేగాయి. చిత్తూరు ఫైర్ కంట్రోల్ రూమ్ నుండి సమాచారం రావడంతో పాకాల అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని మంటలు వ్యాప్తి చెందకుండా ఆర్పివేశారు. కారులో ప్రయాణిసిస్తున్న ముగ్గురు వ్యక్తులు ను సురక్షితంగా బయటకు తీశారు. కార్యక్రమంలో అగ్నిమాప శాఖ సిబ్బంది మనోహర్ రెడ్డి, సురేంద్రబాబు, బాలాజీ, నాగార్జున తదితరులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

ఈకేవైసీ సద్వియోగం చేసుకోవాలి: ఏవో భారతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ఈ రబీ సీజన్లో రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవడానికి కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించిందని వ్యవసాయశాఖ అధికారి భారతి మంగళవారం కుక్కం బాకం గ్రామంలో రైతులకు అవగాహన సదస్సులో తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ మండలం లోని రైతులు రబీ సీజన్‌కి 944 ఎకరాలలో సుమారు 3504మంది రైతులు (ఈ పంట) యాప్ ద్వారా పంట నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 9033(98) శాతం ఎకరాలు సంబంధించి 3456మంది రైతులు ఈకేవైసీ కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు ఈనెల 18వ తేదీ వరకు ఈకేవైసీ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు, రైతు సేవ కేంద్రాల్లో సంప్రదించి ఈకేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.

'విజయం' విద్యార్థినికి జాతీయ స్థాయి గుర్తింపు

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు నగరంలోని విజయం డిగ్రీ కాలేజీ విద్యార్థిని సంధ్యకు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కినట్లు విజయం కాలేజీ అధినేత తే జోమూర్తి తెలిపారు. ఢిల్లీ సమీపంలోని నోయిడాలో నిర్వహించిన అఖిల భారత విశ్వవిద్యాలయాల సాంస్కృతిక సమ్మేళనంలో విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న కుమారి సంధ్యకు జాతీయ స్థాయి లో ద్వితీయ బహుమతి లభించిందని పేర్కొన్నారు. నొయిడాలోని అమిటి విశ్వ విద్యాలంలో నిర్వహించిన ఈ పోటీలలో మెహందీ విభాగంలో సంధ్య ద్వితీయ స్థానం సాధిం చిందని గత నెలలో నిర్వహించిన కళాశా ల, యూనివర్సిటీ స్థాయి పోటీలలో గెలుపొంది జాతీయ స్థాయికి అర్హత సాధించి, బహుమతి పొందిందని వివరించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని అకడమిక్ డైరెక్టర్ శైలజ మూర్తి, ఇతర అధ్యాపకులు అభినందించారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - గూడూరు: మాండలైజ్ కంపెనీ సహకారంతో మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా వెంకటాచలంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో గూడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనారు. అండర్ 14 విభాగంలో జాషువా, అండర్ 17 విభాగంలో లోకేష్ లు జాతీ య స్థాయిలోకి ఎంపికైనారు. ఈనెల 20, 21వ తేదీల్లో హిమాచల్ ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి శుభ్ ఆరంభ్ ట్రోఫీ లో పాల్గొంటారు అన్నారు. అనంతరం విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు శివ కుమార్, భారతి, హరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు హాస్టల్ భవనానికి భూమిపూజ

విశాలాంధ్ర - సత్యవేడు: సత్యవేడు పట్టణం బీసీ కాలనీలో బిసి కళాశాల బాలుర వసతి గృహ ప్రాంగణంలో మార్చి 12వ తేదీన(నేడు) ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహానికి సంబంధించి అదనపు గదులకు భూమిపూజ జరగనుంది. శ్రీసిటీ ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్ కంపెనీ నిధులు 52 లక్షల రూపాయలతో బీసీ కళాశాల బాలుర వసతి గృహాన్ని నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహ భవనం మరమ్మతుకు గురై శిథిలావస్థకు చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో ఇక్కడ బీసీ కళాశాల విద్యార్థుల వసతి కోసం జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులతో పాటు, స్థానిక బిసి సాంఘిక సంక్షేమ వార్డెన్ గంగాధరం దీనిపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం ఎన్ ఎస్ ఇన్స్ట్రుమెంట్ కంపెనీ ముందుకొచ్చింది. కంపెనీ ప్రతినిధులు పలువురు స్వయాన ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర హాస్టలను సందర్శించి అక్కడ గదుల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించి ఇందుకు సంబంధించిన ప్రతిపాదనను సిద్ధం చేశారు. దీంతో దాదాపు 52 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహానికి సంబంధించి కొత్తగా మూడు గదులను నిర్మించడానికి ముందుకొచ్చి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కాగా (నేడు) బుధవారం ఉదయం 10గంటల సమయంలో ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్ కంపెనీ యాజమాన్యం, ముఖ్య అతిథులు చేతుల మీదుగా భూమిపూజ చేయనున్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు అవసరం

విశాలాంధ్ర – కార్వేటినగరం: విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని మండల విద్యాశాఖ అధికారి ఎం. విజయకుమార్ అన్నారు. మంగళవారం జెడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ డేను జ్యోతి వెలిగించి ఎంఈవో విజయ కుమార్, హెచ్ఎం వాసుదేవరెడ్డి కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై ఆశక్తిని పెంచుకోవాలన్నారు. గొప్ప గొప్ప వ్యక్తులు క్రీడల్లో రాణిస్తూ గొప్ప వారిగా సముచిత స్థానం పొందారని గుర్తు చేశారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు పాఠశాల ఆవరణంలో నిర్వహించిన ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ఉల్లాసంగా గడిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిచంద్రారెడ్డి, మోహన మురళీ, శ్రీనివాసులు, సుజల, బాబు, భీమారావు, చలపతి రావు, రవిశేఖర్, సత్యవతి, తిరుమలేశ్, శేఖర్, మధు. హరిప్రకాష్ పాల్గొన్నారు.

దానధర్మాలకు ప్రతీక రంజాన్

ఐదు వందల మందికి చీరలు వితరణ

విశాలాంధ్ర – కార్వేటినగరం: దానధర్మాలకు ప్రతీక రంజాన్ పర్వదినమని జీడీనెల్లూరు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కళత్తూరు కృపాలక్ష్మి అన్నారు. మంగళవారం కార్వేటినగరంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తౌఫీరాఖాన్ ఆధ్వర్యంలో కృపాలక్ష్మి చేతుల మీదుగా ఐదు వందల మందికి చీరలు, పంచలు వితరణ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం కన్వీనర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు పవిత్రంగా భావించే రంజాన్ పండుగ దానధర్మాలకు ప్రతీకకగా నిలుస్తోందన్నారు. ముస్లిం సోదరులు నిత్యం యావత్తు ప్రపంచ శాంతి సంతోషాల కోసం ప్రార్థనలు చేస్తారని అన్నారు. రంజాన్ మాసంలో తనకు ఉన్నంతలో పేదలకు దాన ధర్మాలు చేస్తూ తన ఉన్నతిని చాటుకుంటారని పేర్కొన్నారు. అలాంటి వారిలో సుభాఖాన్, హమీదాఖాన్ ఒక్కరని ప్రతి ఏడాది రంజాన్ మాసంలో ముస్లిం సోదరలకు చీరలు, పంచలు వితరణ చేసి తన దానగుణాన్ని చాటుకోవడం తరతరాలు వస్తున్న ఆనావాయితీ అని అన్నారు. గతంలో సుభాన్ ఖాన్ ప్రభుత్వ పాఠశాలను దత్తతకు తీసుకుని విద్యార్థులకు అవసరమైన యూనిఫాం, నోట్సు పుస్తకాలు, పాఠ్యసామగ్రిని అందించే వారని తెలిపారు. వారి వారసులు తౌఫీరాఖాన్ చిన్న వయస్సులోనే అదే బాటులో నడుస్తూ పేదలకు దానధర్మాలు చేస్తూ వారి వారసత్వాన్ని నిలుపుకుంటున్నారన్నా. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు, రాష్ట్ర రైతువిభాగ కార్యదర్శి చందురాజు, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శేషాద్రి, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు రఫీ, సద్దాం, ముస్తాఫ్, సబ్బీర్ హిషాన్ యువత పలువురు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: పట్టణంలోని ఆర్పీబీఎస్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 162మంది విద్యార్థులకు మంగళవారం పిళ్లారి ఫౌండేషన్ నిర్వాహకురాలు అమరావతి పరీక్ష సామాగ్రి అందజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్, స్కేల్, పెన్సిల్, ఎరేజర్, హాల్ టికెట్ భద్రపరిచేందుకు పౌచ్ అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులకు అందరికీ రైటింగ్ మెటీరియల్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సేవలు కొనసాగించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర – పెద్దపంజాణి: మరుగుదొడ్ల ఆవశ్యకతపై మంగళవారం మండలంలోని రాయలపేట, కోగిలేరు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి పెద్దపంజాణి మండలం ప్రత్యేక అధికారి వెంకటశేషయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. భోజనానికి ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఆరుబయట మలవిసర్జన చేయకూడదని, అలా చేయడం వల్ల రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి తండ్రులకు అవగాహన కల్పించి, ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుజాత, ప్రధానోపాధ్యాయుడు లోకేష్, ఉపాధ్యాయులు, ఎంసీఓ సుధాకర్ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర – పలమనేరు: పట్టణానికి చెందిన సాయిరాం మల్టీ స్పెషాలిటీ వైద్యులు యుగంధర్, తరంగిణిల ఆధ్వర్యంలో మొరం వద్ద ఉన్నటువంటి దొడ్డ డెయిరీలో మంగళవారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి ఉద్యోగులు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ జీవితంలో డబ్బు సంపాదించడమే కాదు సమాజ సేవకు కూడా స్థానం కల్పించాలని ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కాగా వీరి కృషికి పలువురు ప్రజలు ధన్యవాదములు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయండి: పులి శ్రీకాంత్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని మాజీ సైనికుడు పులి శ్రీకాంత్ ఉద్బోధించారు. ఏర్పేడు మండలం పల్లం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు విక్రమ్ కళాశాలలో 1998–2000విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం 'ఆల్ ది బెస్ట్' కిట్లు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు రైటింగ్ మెటీరియల్స్, రైటింగ్ పాడ్, పెన్, పెన్సిల్, షార్ప్నర్, ఎరేజర్, స్కేల్ వంటి సామాగ్రి సుమారు 110 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పులి శ్రీకాంత్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు. తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరుకున్నారు. విద్యతోనే ఉన్నత స్థితి సాధ్యమన్నారు. సంపదల్లో గొప్ప సంపద విద్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీగల ఆనంద, ఉపాధ్యాయులు కేవీ బాబు, విజయ్ శేఖర్, రామచంద్రయ్య, పుష్ప వాణి, రామ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో వర్షం

విశాలాంధ్ర – చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో మంగళవారం మోస్తారు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ ఎక్కువగా ఉండగా మధ్యాహ్నానికి మేఘాలు కమ్ముకున్నాయి. దీంతో నగరంలో కొంతసేపు వర్షం కురిసింది. గత కొద్దిరోజులుగా భానుడు ఉగ్రరూపం చూపుతున్న నేపథ్యంలో ఈ వర్షం నగర వాసులకు ఉపశమనం కలిగింది. ఈ వర్షంతో మంగళవారం సాయంత్రం వరకు మేఘాలు కమ్ముకోవడంతో ఎండ నుంచి కొంత ఊరట లభించింది.

'యువత పోరు' విజయవంతం చేయండి: జెడ్పీ చైర్మన్

విశాలాంధ్ర – వికోట: రాష్ట్రంలో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలపై మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు జిల్లా కేంద్రంలో జరగనున్న పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కదలి రావాలని పార్టీ శ్రేణులకు జిల్లా పరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. విద్యార్థులకు అందాల్సిన విద్యా దీవెన, వసతి దీవెన, విద్యా కానుక, ఫీజు ఎంబర్స్మెంట్ తదితర పథకాలు అందక విద్యార్థులు విద్యను కొనసాగించడానికి తీవ్ర సౌకర్యాలు ఎదుర్కొంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు కష్టాలు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చేస్తున్న అన్యాయంపై జిల్లా కలెక్టర్కు అర్జీ రూపంలో తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు.

యువత పోరుకు తరలిరండి: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర – తిరుపతి రూరల్: పేద విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా, నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేయడాన్ని నిరసిస్తూ తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి కలెక్టర్ కు వినతిపత్రం అందించే కార్యక్రమం 'యువత పోరు'కు తరలి రావాలని చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9.30గంటలకు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. శాంతి యుతంగా జరిగే ఆ నిరసన కార్యక్రమంకు పోలీసులు కూడా సహకరించాలని, పేద విద్యార్థులకు భాసటగా నిలిచే కార్యక్రమంలో పార్టీలో బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరు తప్పక హాజరుకావాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేర కు రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఆ కార్యక్రమం జరుగుతుందని, తిరుపతి జిల్లా నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు హాజరై జగనన్న మాటకు కట్టుబడి పనిచేస్తున్నామని సంకేతాలను అధిష్టానానికి తెలియపరచాలన్నారు. వైఎస్ఆర్ సీపీ ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి బాధ్యత తీసుకుని నడుపుతున్న కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గం నుంచి అత్యధికంగా పార్టీ క్యాడర్ తరలిరావాలన్నారు. ముఖ్యంగా ఫీజు రీయంబర్స్ మెంట్ వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను కూడా యువత పోరుకు తీసుకురావాలన్నారు.

స్వర్ణ నారావారిపల్లె -2029

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: స్వర్ణ నారావారిపల్లె -2029 అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలను త్వరితగతిన సిద్ధం చేసి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాల్ నుండి స్వర్ణ నారావారిపల్లె -2029 అభివృద్ధిపై ప్రత్యేక అధికారిని సుశీల దేవి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. స్వర్ణ నారావారి పల్లె -2029 లో భాగంగా జరగనున్న అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించి, నారావారిపల్లి అభివృద్ధిని త్వరితగతిన పనులు పూర్తి అయ్యేటట్లు ప్రణాళికను సిద్ధం చేసుకొని, అనుమతులు కావాల్సిన శాఖల ద్వారా పరిపాలనా ఉత్తర్వులను పొంది పనులను ప్రారంభించాలని తెలిపారు. వివిధ శాఖాధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ లింకేజ్ ద్వారా స్వయం సహాయ సంఘాలకు (ఎస్‌హెచ్‌జి) రుణాలు మంజూరు చేయాలన్నారు.

గత పాలనలో దయనీయంగా ముస్లింల పరిస్థితి

అసెంబ్లీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలనలో ముస్లిం మైనార్టీల జీవితాలు దయనీయ పరిస్థితిలో ఉన్నాయని ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ముస్లిం మైనార్టీల మసీదులు, దర్గాలు, ఈద్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలలో సభాపతి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే బొజ్జల మాట్లాడుతూ ముందుగా నా ముస్లిం సోదరులకు రంజాన్ ముబారక్ తెలియజేశారు. శ్రీకాళహస్తిలో ముస్లిం సోదరులు అధికంగా ఉన్నారని, గడిచిన ఐదు సంవత్సరాలలో అభివృద్ధికి నోచుకోనిది ఏముంది అంటే అది ముస్లిం సోదరులు అని తెలిపారు. తమ ద్వారా కోరేది ఏమంటే యాన్యువల్ మెంటెనెన్స్ కింద కొంత మొత్తంను మసీదులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. శ్రీకాళహస్తిలో మసీదులు 22, దర్గాలు 10, షాదికానాలు 4, ఈద్గాలు, బరియర్ గ్రౌండ్స్ 6 ఉన్నాయని, గత ప్రభుత్వ పాలనలో ఇవి ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో నమాజ్ చేసుకునేందుకు సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, దర్గాలు, షాదికానాలు, ఈద్గాలు, బరియర్ గ్రౌండ్‌లో సౌకర్యాలు లేక ముస్లిం సోదరులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. యాన్యువల్ మెంటెనెన్స్ కింద కొంత మొత్తంను మసీదులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే దర్గాలు, షాది కానాలు, ఈద్గాలు, బరియర్ గ్రౌండ్స్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని ముస్లిం సోదరుల తరపున శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి కోరారు.

రాజకీయ పార్టీల నుంచి ఎన్నికల కమిషన్‌కు సలహాలు, సూచనలు ఆహ్వానం

విశాలాంధ్ర - తిరుపతి: చట్టపరమైన పద్ధతిలో ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి పరస్పర చర్య కోసం పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులను ఎన్నికల సంఘం ఆహ్వానిస్తోంది.ఓటరు నమోదు అధికారి, జిల్లా ఎన్నికల అధికారి లేదా ముఖ్య ఎన్నికల అధికారి స్థాయిలో ఏవైనా పరిష్కరించబడని సమస్యల కోసం ఏప్రిల్ 30, 2025 నాటికి అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి భారత ఎన్నికల సంఘం సలహాలు సూచనలను ఆహ్వానించింది. ఈ రోజు రాజకీయ పార్టీలకు జారీ చేసిన వ్యక్తిగత లేఖలో, కమిషన్ ఏర్పాటు చేసిన చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పరస్పర అనుకూలమైన సమయంలో పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులతో పరస్పర చర్చలను ఆశిస్తోంది. ఇదివరలో, గత వారం భారత ఎన్నికల సంఘం కాన్ఫరెన్స్ సందర్భంగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు/యూ నియన్ టెరిటరీల ముఖ్య ఎన్నికల అధికా రులు, జిల్లా ఎన్నికల అధికారులు, ఓటరు నమోదు అధికారులను రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా పరస్పర చర్చలు జరపాలని, అటువంటి సమావేశాలలో అందిన ఏవైనా సూచనలను చట్టపరమైన పద్ధతిలో ఖచ్చితంగా పరిష్కరించాలని, మార్చి 31, 2025 లోగ కమిషన్‌కు చర్య తీసుకున్న నివేదికను సమర్పించాలని ఆదేశించారు. రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియల యొక్క అన్ని అంశాలను చట్టబద్ధమైన పద్ధతి ప్రకారం కమిషన్ గుర్తించిన 28 వాటాదారులలో రాజకీయ పార్టీలు కీలకమైన వాటాదారులలో ఒకటి. కమిషన్ రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో ప్రజాప్రాతినిధ్య చట్టం 1950-1951ఓ టర్ల నమోదు నియమాలు, 1960బీ ఎన్ని కల నియమాల ప్రవర్తన, 1961బీ గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలు, భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచ నలు, మాన్యువల్‌లు, హ్యాండ్‌బుక్‌లు (వెబ్ సైట్‌లో అందుబా టులో ఉన్నాయి) స్వేచ్ఛ గా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించ డానికి వికేంద్రీకృత, బలమైన, పారదర్శక చట్టపరమైన పద్ధతిలో ఏర్పాటు చేశాయి.

జగన్‌ను కలిసిన కోడూరు దంపతులు

విశాలాంధ్ర - గూడూరు: విజయవాడలోనే తాడేపల్లిలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని గూడూరు మాజీ పురపాలక సంఘ ఛైర్పర్సన్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోడూరు కల్పలత , సీనియర్ నాయకులు కోడూరు మీరా రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులపై చర్చించినట్లు తెలిపారు.

ఆర్కెవిబి పేటకు తాగునీరు సరఫరా

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని ఆర్కే బీబీపేట గ్రామ పరిధిలోని చిన్న వీధిలో తాగునీరు లేక మహిళలు ఖాళీ బిందెలతో.. నిరసన వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న ఈవోపీఆర్‌డి నాగరత్నమ్మ మంగళవారం ఆర్కే వీబీపేట గ్రామానికి వెళ్లి మహిళలతో చర్చించి ట్యాంకుల ద్వారా మంచి నీరును. అందించారు. తాగునీరు కోసం పైపులైన్లకు కుళాయిలు ఏర్పాటు చేసి శాశ్వతం గా అందేలా చూస్తామన్నారు. సంతో షాన్ని వ్యక్తపరిచారు. పంచాయతీ కార్యదర్శి గోపి, చంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు నిబంధనలు సడలించండి: అపుస్మా

విశాలాంధ్ర - తిరుపతి: అగ్నిమాపక శాఖ ద్వారా పాఠశాలలకు నిబంధనలు సడలించాలని అపుస్మా నాయకులు ఫైర్ సర్వీస్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డిని కోరారు. మంగళవారం ప్రతాప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అపుస్మానాయకులు పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలకు సులభతరమైన పద్ధతుల్లో ఎన్‌వోసీ ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అపుస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి, అపుస్మా తిరుపతి జిల్లా నాయకులు బీ.రవీంద్ర రెడ్డి, డిజీ రఘునారాయణ రావు, టీ.రామ కృష్ణ రెడ్డి, ఎన్.విశ్వచందన్ రెడ్డి పాల్గొని డీజీని ఘనంగా సన్మానించారు.

ఆకర్షణీయంగా ప్రభుత్వ పాఠశాలల యూనిఫాం

- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం రూపొంది ంచిన యూనిఫామ్ ఆకర్షణీయంగా ఉం దని చూడగానే నన్ను ఎంతగానో ఆకర్షిం చింది అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. ఎటువంటి రాజకీయ సంబంధమైన రంగులు గుర్తులు లేకుండా పిల్లల యూనిఫామ్ ఉండటం అనేది ఎన్డీఏ పారదర్శకతకు నిదర్శనం అని, దీనికి దిశా నిర్దేశం చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి బొజ్జల సుధీర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

ఆక్రమిత ప్రభుత్వ భూమి స్వాధీనం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: భూకబ్జాదారుల నుంచి రెవిన్యూ పోరంబోకు భూమిని రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాళహస్తి మండలంలోని వేలంపాడు రెవిన్యూ గ్రామం సూరావారిపల్లి సర్వే నంబర్ 256, 257 ప్రభుత్వ భూమి నది పోరంబోకు భూమిని భూ కబ్జాదారులు ఆక్రమించారు. సమాచారం తెలుసుకోవడంతో రెవిన్యూ అధికారులు భూకబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమి స్వాదినం చేసుకొని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు విజయ్ కుమార్, సుబ్బరాజు, సూరవారిపల్లి గ్రామం పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ బూత్ కమిటీ అధ్యక్షునిగా మాధవ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండల వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా తిరుపతి రూరల్ మండలం సంబంధించిన అవిలాల, లింగేశ్వర నగర్ ,గాంధీపురం, ఓటేరు, గొల్లపల్లి, ఇతర వైఎస్ఆర్ సీపీ నాయకులు, అభిమానుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఇందుకు వైస్ ఎంపీపీ తిరుపతి రూరల్ మండలం విడుదల మాధవ రెడ్డి అందరితో ఆప్యాయంగా పలకరిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అనుసంధానముతో, సహకారముతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఇంత అభిమానం చూపినందుకు అందరికీ పేరుపేరునా ప్రతి ఒక్కరికి మాధవ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

పరువు హత్యపై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

- మానవ హక్కుల సంస్థ నాయకులు

విశాలాంధ్ర - పలమనేరు: నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో జరిగిన పరువు హత్య కేసులో నల్లగొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగా మంగళ వారం పలమనేర్ పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు సోమరాజు అధ్యక్షతన ఈ విషయంపై అత్యవసర సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం మాట్లాడుతూ నల్గొండ జిల్లా మిర్యాల గూడ పరి ధిలో దళిత కుటుంబానికి చెందిన ప్రణయ్ అగ్రకులానికి చెందిన అమృత కులాంతర వివాహం చేసుకున్న పాపానికి అమృత తండ్రి మారుతీ రావు కిరాయి అంతకుల ద్వారా ప్రణయ్‌ను అతి కిరాతక ంగా హత్య చేయించాడు. ఈ సంఘటన తెలుగు రాష్ట్రాల్లో అప్పట్లో సంచలనం రేపింది. ఈ పరువు హత్యను ఛాలెంజ్‌గా తీసుకున్న పోలీస్ డిపార్ట్మెంట్ అన్ని విధాల సాక్షాదారాలతో కోర్టుకు సమర్పిం చినందుకు హంతకులకు శిక్ష పడిందని, ఈ సందర్భంగా న్యాయ మూర్తులకు, పోలీసులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఈ హత్య జరిగిన తర్వాత కూడా మరికొన్ని పరువు హత్యలు జరిగాయని ఆ కేసులు విషయంలో కూడా పోలీసు నిష్పక్షపాతంగా విచారణ జరిపి హంతకులకు ఇలాంటి శిక్షలు పడే విధంగా చూడాలని కోరారు. డివిజన్ కార్యదర్శి మణి మాట్లాడు తూ నల్లగొండ జిల్లా న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నరరూప రాక్ష సులకు కనువిప్పు కలగాలని, భవిష్యత్తులో ఇలాంటి అంతకులు పునరావృతం కాకుండా ఉంటారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రణయ్ తల్లిదండ్రులు పట్టు వీడని విక్రమార్కు లు లాగా న్యాయం కోసం పోరాడినందుకు ధన్యవాదాలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో సరస్వతి, గుర్రం సుబ్రహ్మణ్యం, గంగిరెడ్డి, శంకర్, శివారెడ్డి, ఆనంద్, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని చౌడేపల్లి మేజర్ పంచాయతీ చెడుగుట్ల పల్లికి వెళ్లే దారిలో చెత్త నుండి సంపదను తయారీ కేంద్రమును అత్యంత వైభవంగా సుందరీకరంగా స్థానిక సర్పంచ్ వరుణ్ పంచాయతీ నిధులతో నిర్మించారు. మంగ ళవారం పుంగనూరు నియోజకవర్గ స్థాయి లోని పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. డీఎల్పీయూ షణ్ముగం డిపిఆర్ఎల్ సుధాకర్ అధ్యక్షతన శిక్షణ తరగతులను నిర్వహించారు దాదాపు 110 మంది కార్యదర్శులకు చెత్త నుంచి సంపద ఎలా తయారు చేయాలి దానిపై అవగాహన పంచాయతీల అభివృద్ధి పరిశు భ్రత ఆదాయం వనరులను సమకూర్చు కునేలా సేంద్రియ ఎరువులను తయారీ పద్ధతిలో వానపాముల నుండి ఉపయో గాలు రైతులకు ఉపయోగపడేలా ఎరువులు తయారు చేసే పరికరాలు అందుబాటులో ఉండి కేంద్రాన్ని నిర్మించినట్లు ఆయన తెలిపారు. ప్రతి పంచాయతీలోనూ చెత్త నుండి సంపద కేంద్రాలను నిర్మించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నియోజకవర్గ స్థాయి అధికారు లు పంచాయితీ కార్యదర్శులు గ్రీన్ పంచా యతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భార్యపై భర్త హత్యాయత్నం

విశాలాంధ్ర - తిరుపతి: మండలంలో టెంకాయతోపు గుర్రప్పతోటలో దారుణం.. భార్య లక్ష్మీప్రియను అతి కిరాతకంగా స్క్రూడ్రైవర్‌తో పొడిచిన భర్త హేమంత్, లక్ష్మీప్రియ కేకలు విని కాపాడిని స్థానిక యువకులు అక్కడికి చేరుకోవడంతో పరారైన భర్త హేమంత్.. శ్రీకాళహస్తికి చెందిన హేమంత్ కుమార్ అనే యువకుడు కడప జిల్లా రైల్వే కోడూరు చెందిన లక్ష్మీ ప్రియ అనే మహిళను ప్రేమించి పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్నాడు. హేమంత్ కుమార్ పెళ్లైన కొద్ది రోజుల నుండే లక్ష్మీ ప్రియాను కట్నం డబ్బులు కోసం వేధించడం మొదలుపెట్టాడు. పలుమార్లు లక్ష్మీప్రియపై దాడి చేసి కట్నం డబ్బులు తెస్తావా లేకుంటే నేను ఇంట్లో నుంచి తరిమేస్తానని కొట్టడంతో తన తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి అక్కడే ఉంటుం ది. వివాహమైన సంవత్సరానికి మగ బిడ్డకు జన్మనిచ్చిన లక్ష్మీప్రియను భర్త హేమంత్ కుమార్ అనుమానం పడడం మొదలుపె ట్టాడు. గత నాలుగు నెలల క్రిందట భార్య వద్దకు వెళ్లి నిన్ను బాగా చూసుకుంటాను నాతో వచ్చేయి మనం వేరు కాపురం ఉందామని చెప్పి కాళహస్తిలోని ఓ గృహం అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం భార్యభర్తల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో భార్యపై దాడి పాల్పడ్డాడు. దాడిలో గాయ పడిన భార్యను ఆసుపత్రికి తీసుకెళ్తానని నమ్మబలికించి పెళ్లకూరు మండలం టెంకాయతోపు వద్దకు తీసుకు వచ్చి ఆ మహిళపై అత్యంత కిరాతకంగా స్క్రూడ్రైవం తో పొడిచి కత్తితో దాడి చేశాడు. దాడి చేస్తున్న సమయంలో అటుగా వెళుతున్న నలుగురు యువకులు గమనించి ఆ మహి ళను కాపాడారు. ఈ క్రమంలో నిందితుడు హేమంత్ అక్కడి నుంచి పరారైయ్యాడు. ప్రేమించి నమ్మబలికి ప్రేమ వివాహం చేసు కున్న ఆ మహిళపై అత్యంత కిరాతకంగా దాడి చేయడంతో ప్రస్తుతం ఆస్పత్రిలో ఆ మహిళ చికిత్స పొందుతుంది. ఇప్పటికైనా బాధిత మహిళలకు తగు న్యాయం చేయవలసిందిగా బాధితులు కోరుతున్నారు.

మైనారిటీలకు పెద్దపీట

విశాలాంధ్ర - రేణిగుంట: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శాసనసభలో ప్రసంగిస్తూ శ్రీకాళహస్తి, రాష్ట్ర ముస్లిం సోదరులకు రంజాన్ ఉపవాస శు భాకాంక్షలు తెలిపారు. శ్రీకాళహస్తి మైనార్టీ సోదరులకు సంబంధిత మసీదులకు, ఈద్గా లకు, షాదీ ఖానాలకు ఏడాదికి 50వేల చొప్పున ప్రభుత్వం తరఫున ఇవ్వాలని కోరారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొనే రంజాన్ పవిత్ర మాసంలో రంజాన్ రోజున పండుగ సమయంలో ఈద్గాల వద్ద వజూకానాలు సరైన సదుపాయాలు లేక సమాజులు చేసుకుంటున్నా మైనారిటీ సోదరులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏటా మరమ్మతులకు 50వేల చొప్పున ప్రభుత్వం తరఫున ఇవ్వాలని తెలిపారు. శ్రీకాళహస్తి లోని పలు షాదీ మహల్లు అధ్వానంగా ఉన్నాయని వాటి మరమ్మ తులకు కృషి చేయాలని బొజ్జల సుధీర్ రెడ్డి కోరారు. ముస్లిం మైనార్టీ సోదరులకు పెద్దపీట వేసినందుకు ముస్లిం సోదరుల తరఫున శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు జీకే అఫ్రోజ్ బొజ్జల సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

చెత్త బుట్టలు పంపిణీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండలం లోని డిఎం పురం గ్రామంలో మంగళవారం ఉదయం ఇంటింటికి రెండు చెత్తబుట్టలను సర్పంచ్ తులసికుమారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తులసి కుమారి కృష్ణ యాదవ మాట్లాడుతూ తడి చెత్తకు ఒకటి పొడి చెత్తకు ఒకటి చొప్పునపంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలో ఎక్కడ వీధుల్లో చెత్త లేకుండా చూడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఇంటి వద్దకే గ్రీన్ అంబాసిడర్లు వచ్చినప్పుడు చెత్తను అందజేయాలని కోరారు. గ్రామాల్లో చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంటే ప్రజలంతా ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధనశేఖర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి గోపి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ చేసిన సీఈఓ

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మం డలం తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జి ల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహ ణాధికారి రవికుమార్ నాయుడు మంగళవా రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న సదుపాయాలపై వైద్యం కోసం వేచి ఉన్న రోగులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన తీర్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజ నాన్ని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా విద్యా ర్థులతో కాసేపు ఆయన ముచ్చటించారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేసి రికా ర్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర బాలాజీ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖరాచారి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల సమావేశం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల రెవెన్యూ అధికారుల సమావేశం మంగళవారం మండల ఎంఆర్ఓ కార్యాల యములో జరిగినది. ఈ సందర్భంగా రెవి న్యూ అధికారుల సంఘం కార్యవర్గ ఎన్ని కలను నిర్వహించడం జరిగినది. అధ్యక్షు లుగా కే గురివిరెడ్డి ఉపాధ్యక్షులు ఆర్ లావణ్య కార్యదర్శి జి జయరాం కోశాధికారి గోపాల కృష్ణమూర్తి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఎన్నికైన కార్యవర్గాన్ని మండల మెజిస్ట్రేట్ ఎమ్మార్వో ఎస్ మాధవ రాజు పూలమాలలు వేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎటువంటి రెవెన్యూ సమస్యలు వచ్చినా వాటిని తమ సిబ్బంది సమర్థవంతంగా ఎదుర్కొని పరిష్కారానికి కృషి చేస్తున్నారని నిష్పక్షపాతంగా మండల రెవిన్యూ కార్యక్ర మాలలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశానికి మండల రెవెన్యూ అధికారులు రాజేష్, భరణి, రమణ, సత్యనారాయణ, ప్రసాద్, వెంకటేష్, ఆదినారాయణ, రెడ్డి శంకర్, వెంకటేషులు పాల్గొన్నారు.

15న ఉద్యోగ మేళా

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని స్వామి విద్యాప్రకాశానంద ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఈ నెల 15వ తేదీ శనివారం ఉదయం 9గంటల ఉద్యోగ మేళా నిర్వహించను న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజానా యుడు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తిరుపతి జిల్లా మేనేజరు దీనానాథం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ఉద్యోగ మేళాకు పలు బహుళజాతి కంపెనీలు హాజరు అవుతాయని వారు పేర్కొన్నారు. నిరుద్యో గులు ఈ అవకాశం వినియోగించు కోవాల ని వారు విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 7989509540 లేదా 8919889609 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని వారు కోరుకున్నారు.

ఇసుక అక్రమ రవాణాను

ఉపేక్షించేది లేదు

జిల్లాలో 1,37,686 మెట్రిక్ టన్నుల ఉచిత ఇసుక

- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ప్రజలకు అందుబాటులో ఉచితంగా ఇసుక అందేలా, ప్రభుత్వం ఇసుక ద్వారా ఎలాంటి ఆదాయం ఆశించకుండా పలు చర్యలు చేపట్టిందని, ఈ నెల 15 లోపు జిల్లాలో మూడు డీసిల్టేషన్ పాయింట్ల నుండి సుమారు 1,37,686 మెట్రిక్ టన్నుల ఇసుక స్టాక్ యార్డు పాయింట్స్ ఉచితంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నా మని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఇసుక ద్వారా ఎలాంటి ఆదాయం లేకుండా ప్రజలకు అందుబా టులోకి పారదర్శకంగా ఇసుక అందేలా చర్యలు తీసుకున్నట్లు, ఈ ఉచిత ఇసుక విధానంలో తిరుపతి పట్టణ ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండుట కొరకు 3 ఇసుక స్టాక్ పాయింట్స్ ఏర్పాటు చేసి ఇసుక సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఈ స్టాక్ పాయింట్లకు అన్నమయ్య జిల్లా ఇసుక రీచ్ ల నుండి ఇసుక తీసుకొనివచ్చి ప్రజలకు సరఫరా చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో గుర్తించిన మూడు డీసిల్టేషన్ పాయింట్లలో రెండు పెళ్లకూరు మండలంనందు, మరొకటి గూడలి గ్రామం కోట మండలం నందు ఏర్పాటుకు ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు వచ్చాయని, ఈ ప్రదేశముల నుండి ఈ నెల 15వ తేది లోపు ఇసుక సరఫరాను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. డీసిల్టేషన్ పాయింట్ వద్ద ఇసుక తవ్వడానికి, రవాణాకు ఏజెన్సీని నియమించడం జరిగిందని, అక్కడ నుండి వినియోగదారులు ఆన్లైన్ లో నమోదు చేసుకుని లేదా నేరుగా వెళ్లి ఇసుక కమిటీ నిర్ధారించిన నామ మాత్రపు రుసుము చెల్లించి ఇసుక తీసుకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది, రెవెన్యూ శాఖ అధికారిని ఇంఛార్జిగా ఏర్పాటు చేసి పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక డీసిల్టేషన్ పాయింట్లను సంబంధిత ఆర్డీవోలు తనిఖీ చేయాలని తెలిపారు. ఇసుక కొరకు వచ్చే వాహనాలకు ఎక్కువ సమయం లేకుండా త్వరితగతిన ఇసుక లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ప్రజలకు పాదర్శకంగా ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. స్టాక్ పాయింట్ నందు సీసీ కెమెరాలు ఏర్పాటు, 24%౩%7 పోలీస్ గస్తీ, పోలీస్ చెక్ పోస్ట్ పాయింట్ ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని అనుమతి ఉన్నచోట మాత్రమే ఇసుక తవ్వకాలు చేపట్టాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి ఉన్నటువంటి ఇసుక రిచ్ నందు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు, రవాణా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో తడ, గాదంకి, సురుటుపల్లి బార్డర్ చెక్పోస్టుల నందు పోలీసు, రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా తనిఖీ నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) రవి మనోహరాచారి, నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా గనుల శాఖ అధికారి బాలాజీ నాయక్, గూడూరు ఏడి శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు, గ్రౌండ్ వాటర్ డిడి నాగమల్లేశ్వర రావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు సముచిత స్థానం కల్పించిన ఘనత టిడిపిదే

- జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్

విశాలాంధ్ర - చిత్తూరు: మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించిన ఘనత టిడిపి పార్టీకె దక్కిందని జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్ తెలిపారు. మంగళవారం జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారత కోసం కట్టుబడి ఉందన్నారు. మహిళలకు ఉద్యోగవ అవకాశాలతో పాటు రాజకీయాల్లో కూడా గుర్తింపు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీని చెప్పారు. టీడీపీ వ్యవస్థాపకులు రామారావు మహిళా కార్యక్రమాలకు బీజం వేస్తే నేడు చంద్రబాబు నాయుడు ఆ పథకాలకు మరింత మెరుగులు దిద్ది మహిళకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని ఈ దిశగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. మహిళా సంక్షేమం కోసం ఈ బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించి వారి ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం గొప్ప విషయం అన్నారు. విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు సురేంద్ర కుమార్, సప్తగిరి ప్రసాద్, మోహన్ రాజ్, మేషక్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు ప్రక్రియను ఖచ్చితత్వంతో చేయండి

- డీఆర్ఓ మోహన్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు: ఆధార్ నమోదు ప్రక్రియను ఎటువంటి తప్పులు లేకుండా ఖచ్చితత్వంతో చేయాలని సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని డిఆర్ఓ ఛాంబర్ నందు ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్ డేషన్ పై సంబంధిత శాఖల అధికారులతో డిఆర్ఓ సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రతి భారతీయ పౌరునికి ఆధార్ తప్పనిసరి అని, ఆధార్‌తో చాలా అంశాలు ముడిపడి ఉన్నాయని, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకు ఆధార్ ప్రధానంగా ఉందని, ఆధార్ నమోదులో పొరపాట్లకు తావులేకుండా అధికారులు చర్యలు చేపట్టాల న్నారు. 2011 నుండి ఆధార్ నమోదు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నదన్నారు. జిల్లాలో మొత్తం 226 ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయని, అందులో 117 గ్రామ వార్డు సచివాలయాలు, 7ఈ - సేవా సెంటర్లు, 9 పోస్ట్ ఆఫీసులు, 9 బి ఎస్ ఎన్ ఎల్ ఆఫీసులు, 14 బ్యాంక్‌లు, 34 వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయ ద్వారా ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్ డేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ నిరంతర ప్రక్రియగా ఉందని 5 - 7సం.ల మధ్య వయసులో ఒకసారి, 15-17 సం.ల వయసు మధ్యలో మరోసారి ఆధార్ అప్ డేషన్ తప్పనిసరి అన్నారు. గత 30 రోజుల నుండి 60,519 మందికి ఆధార్ నమోదు, అప్‌డేషన్ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిఎల్డిఓ రవి కుమార్, ఎల్డిఎం హరీష్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, పోస్టల్ సూపరింటెండెంట్ లక్ష్మణ్, యూఐడిఏఐ రీజనల్ కార్యాలయం అసిస్టెంట్ మేనేజర్ దామోదర్, డిస్ట్రిక్ట్ కొ ఆర్డినేటర్ మురళి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపి ల్యాడ్స్ కింద మంజూరైన పనులను త్వరితగతిన పూర్తిచేయండి: కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: ఎంపి ల్యాడ్స్ కింద మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో ఎంపి ల్యాడ్స్ తో చేపట్టిన పనుల పురోగతి పై పి ఆర్, ఆర్ డబ్ల్యూ ఎస్, మున్సిపల్, ఇరిగేషన్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపి ల్యాడ్స్ కింద పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో రూ.3.07 కోట్లతో 59 పనులు మంజూరు కాగా రూ.2.17 కోట్లతో 48 పనులు పూర్తి చేయడమైనదని, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ శాఖ పరిధిలో రూ.75 లక్షలతో 17 పనులు మంజూరు కాగా రూ.43.58 లక్షలతో 14 పనులు పూర్తి కాబడ్డాయని, మున్సిపల్ శాఖలో రూ.75.57 లక్షలతో 8 పనులు మంజూరు కాగా రూ.25.72 లక్షలతో 4 పనులు పూర్తి కాబడ్డాయన్నారు. వీటితో పాటు మరిన్ని శాఖలతో కలిపి మొత్తం రూ.4.84 కోట్లతో 90 పనులు మంజూరు కావడం జరిగిందని, 69 పనులు పూర్తి కాగా 59 పనులకు సంబంధించి బిల్లులు చెల్లింపు జరిగిందని, 31 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశానికి సి పి ఓ సాంబ శివా రెడ్డి,డ్వామా పి.డి.రవి కుమార్,పి ఆర్ ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి, సంబంధిత డిఈ,ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి అందజేత

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: జిల్లా పరిధిలో ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న నలుగురికి సీఎం సహాయ నిధి కింద చెక్కులను కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ బాధితులకు పంపిణీ చేశారు. మంగళవారం కల్లెక్టర్ చాంబర్‌లో చెక్కులను కలెక్టర్ బాధితులకు అందజేశారు. చిన్నగొట్టిగళ్ళు మండలం, టి.కుమ్మర పల్లికి చెందిన చిన్నరెడ్డెప్ప(34), తిరుపతి పట్టానికి చెందిన ఎం.చంద్రశేఖర్(45), రామచంద్రాపురం మండలం నెన్నూరు గ్రామానికి చెందిన ఎం.స్వర్ణలత(45)తో పాటుగా కార్వేటి నగరానికి చెందిన పాపమ్మ తన కుమారుడు ఫ్లెక్సీ కడుతూ విద్యుత్ షాక్‌కు గురై చనిపోయాడని, కుటుంబం పోషణ భారంగా ఉందని, ముఖ్యమంత్రిని ఆర్థిక సహాయం కోరిన నేపథ్యంలో రూ.3లక్షల రూపాయల చెక్కును విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ ఆ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

ముగ్గురు విద్యార్థులు డీ బార్

విశాలాంధ్ర - వి కోట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాస్తున్న ముగ్గురు విద్యార్థులు డీ బార్ అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఫైనల్ పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా మంగళవారం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫిజిక్స్ పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్షలు రాసేందుకు వచ్చిన ముగ్గురు విద్యార్థులు బిట్లు తీసుకెళ్లి సిట్టింగ్ స్క్వాడ్ హరిబాబుకు దొరికిపోగా వారిని డీ బార్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న పరీక్షలలో విద్యార్థులు కాపీయింగ్ కు పాల్పడుతున్నట్లు కలెక్టర్ కార్యాలయానికి సమాచారమందించినట్లు తెలుస్తోంది. దీంతో కలెక్టర్ కార్యాలయం నుండి అందిన ఆదేశాల మేరకు మంగళవారం ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లతో పాటు డివైఇ వోలు పరీక్షా కేంద్రాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. కాగా డి బార్ ఐన విద్యార్థులు ఒకరు అదే ప్రభుత్వ కళాశాల విద్యార్థి కాగా మరో ఇద్దరు మండలంలోని ఓ ప్రైవేటు కళాశాల విద్యార్థులు ఉన్నారు.